www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | బుధవారం,సెప్టెంబర్23,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:201 | పేజీలు: 8 | వెల: రూ.5/-

'వందేమాతరం పాడకపోతే...'

వందేమాతరం గీతాన్ని ఆలపించలేదన్న కారణంతో వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మతపరమైన విశ్వాసాలు లేదా మనస్సాక్షికి సంబంధించిన కారణాలతో ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి నిరాకరిస్తే, వారిపై ఎటువంటి శిక్షార్హమైన చర్యలు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అదే సమయంలో, జాతీయ గీతంగా వందేమాతరం హోదాను న్యాయస్థానాలు సమీక్షించలేవని కూడా స్పష్టం చేసింది.ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. గీతంలోని చివరి నాలుగు చరణాలలో హిందూ దేవతల ప్రస్తావన ఉండటం రాజ్యాంగబద్ధమైన లౌకిక స్ఫూర్తికి, మత స్వేచ్ఛకు విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు
సత్వర న్యాయం

- దళితులు, గిరిజనులకు సర్కార్ భరోసా
- ప్రభుత్వ పథకాలు.. కార్యక్రమాల్లో పెద్దపీట

హైలెవెల్ కమిటీ సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 22 సామాన్యుడి అస్త్రం

దళితులు, గిరిజనులు ఆదివాసీల) అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవ ంత్‌రెడ్డి పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని తెలి పారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నా రు. ఎస్సీ, ఎస్టీలపై అణిచివేతను అరిక ట్టేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని సీఎం సూచించారు. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని అ న్నారు. భారత రాజకీయాలువిద్య తోనే సమా జంలో అసమానతలకు, అణిచివేత రుగ్మ తలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సీఎం స్పష్టం చేశారు. పిల్లలను చదువుతోపాటు క్రీడ లవైపు ప్రోత్స హించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం-1989 అమ లుపై మంగళవారం సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి ఉన్నత నిఘా, పర్య వేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహా యం, పునరావాస చర్యలపై సీఎం సమీక్షించారు.కేసుల విచారణ కోసం ఏర్పా టు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కో ర్టుల పనితీరు, చట్టంపై అవగాహన కోసం చేపడుతున్న కార్యక్రమా లపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి సీఎం అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలె న్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావే శం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఇప్పుడు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ కమిటీ సమావేశం



జరగడం ఇదే తొలి సారి.ఈ సమావేశంలో సీఎంతో పాటు డి ప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బల రాంనాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తో ట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వ ంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మం దుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీనాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీ జీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైెంక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏపీ పట్టణాలకు
కొత్త కళ

- రాష్ట్రవ్యాప్తంగా రూ.11,359 కోట్ల పట్టణ అభివృద్ధి పనులకు శ్రీకారం
- హెచ్ఏఎం పద్ధతిలో తొలిసారిగా 123 మున్సిపాలిటీల్లో పనుల ప్రారంభం

రూ.11,359 కోట్ల భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం

అమరావతి,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణాల రూ పురేఖలను సమూలంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) విధానంలో రూ. 11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనుల ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం నుంచి లాంఛనంగా ప్రార ంభించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 106 ని యోజకవర్గాల పరిధిలో ఉన్న 123 ము న్సిపాలిటీల్లో ఏకకాలంలో పనులు మె ుదలు కానున్నాయి. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.7,469 కో ట్లు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కా ర్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలో ప్ర త్యేకంగా రూ.3,890 కోట్ల విలువైన పనులను చేపట్టనున్నారు. ఈ నిధులతో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్ప నపై దృష్టి సారించారు. ఇందులో భా గంగా రోడ్ల నిర్మాణానికి రూ.4,656 కో ట్లు, సెంట్రల్ మీడియన్ల ఏర్పాటుకు రూ .88 కోట్లు, కొత్త స్ట్రీట్ లైటింగ్ కోసం రూ.247 కోట్లు, పార్కుల అభివృద్ధికి



రూ .509 కోట్లు కేటాయించారు. ఈ కార ్యక్రమం పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా సుమ ారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల మేర స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజ్ డ్రై నేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తాయి.

నియోజకవర్గాన్ని మోడల్‌గా
తీర్చిదిద్దుతాం

- చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్న పవన్ కల్యాణ్
- కొత్తగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను పరిశీలించిన పవన్
- నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



అమరావతి,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదిలాబాద్ రిమ్స్‌లో ఘోర విషాదం

- ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం
- ఎస్ఎన్‌సీయూ వార్డులో మంటలు చెలరేగి ఇద్దరు శిశువుల మృతి

హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

తెలంగాణలోని ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో సోమవా రం అర్ధరాత్రి ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆ సుపత్రిలోని స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్ (ఎస్ ఎన్‌సీయూ)లో అగ్నిప్రమాదం జరగడంతో ఇద్దరు నవజాత శిశువులు మరణించారు. అప్రమత్తమైన




సిబ్బంది వార్డులోని మరో 28 మంది చిన్నారులను సురక్షితంగా బయటకు తరలించడంతో పెను ప్ర మాదం తప్పింది.సోమవారం రాత్రి సుమారు 11 :50 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

హైదరాబాద్‌లో కఠిన నిబంధనలు

- హైదరాబాద్‌లో నీటి వృథాపై జలమండలి కఠిన చర్యలు
- జూబ్లీహిల్స్‌లో ఐదుగురు వినియోగదారులకు జరిమానా

హైదరాబాద్,సెప్టెంబర్22,(సామాన్యుడి అస్త్రం

నగరంలో తాగునీటి వృథాను అరికట్టేందుకు హైద రాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సోమవారం జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన అధికారులు, తాగునీటిని వాహనాలు కడగడానికి, ఫ్లోర్‌లు శుభ్రం చేయడానికి వాడుతున్న ఐదుగురు వినియోగదారులకు జరిమానాలు విధించారు. ట్యా



ంకులు నిండి పొంగిపోతున్నా, నల్లాలు వదిలేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రారంభంలో అవ గాహన కార్యక్రమాలు, హెచ్చరికలతో సరిపెట్టిన జలమండలి, మార్పు రాకపోవడంతో జరి మానాలను భారీగా పెంచింది.

తెలంగాణకు భారీ
వర్ష సూచన

- బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
- తెలంగాణలో రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ



హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుం చి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైద రాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళ, బు ధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురు స్తాయని పేర్కొంది.వాతావరణ శాఖ అంచనాల ప్రకా రం, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ ంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూ పాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మ హబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు.



హార్మూజ్ జలసంధిలో
కలకలం

ఇంటర్నెట్ న్యూస్,సెప్టెంబర్22

ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సముద్ర మార్గం గుండా ప్రయాణిస్తున్న ఒక ఎల్పీజీ ట్యాంకర్‌పై గుర్తుతెలియని వస్తువులతో దాడి జరిగింది. ఈ ఘటనలో ట్యాంకర్‌ను కొన్ని శిథిలాలు తాకినట్లు యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది.సోమవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి, ట్యాంకర్ మాస్టర్ నుంచి సమాచారం కొంత ఆలస్యంగా అందింది.



నిమ్స్ వైద్యుడి నివాసంలో
ఏసీబీ సోదాలు

హైదరాబాద్,సెప్టెంబర్22,సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక నిమ్స్ ఆసు పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ నివాసంలో భారీగా ఆస్తు లు వెలుగుచూశాయి. ఆదాయానికి మించి న ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధి కారులు మంగళవారం ఏకకాలంలో ఆయ న నివాసం, కార్యాలయంతో పాటు మరో ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ .80 కోట్లకు పైగా విలువైన స్థిర, చరాస్తులను గుర్తించ డంతో అధికారులు విస్తుపోయారు.

జూరాల కోసం బెంగళూరుకు తెలంగాణ మంత్రులు

- జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలపై కర్ణాటకతో చర్చలు
- ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీరు కోరనున్న తెలంగాణ

హైదరాబాద్,సెప్టెంబర్22,సామాన్యుడి అస్త్రం)

జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని కోరేందుకు తెలంగాణ మంత్రుల బృందం మంగళవారం బెంగళూరుకు బయలుదేరనుంది. కృష్ణా బేసిన్‌లో నెలకొన్న నీటి కొరత నేపథ్యంలో, పొరుగు రాష్ట్రమైన కర్ణాటకతో చర్చల ద్వారా స మస్యను పరిష్కరించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భా విస్తోంది.ఈ పర్యటనలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేల బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో స మావేశం కానుంది.



వినాయకుడి మెడలో నోట్ల దండ చోరీ

- వేములవాడ వినాయక వేడుకల్లో ఆసక్తికర ఉదంతం
- వినాయకుడికి రూ. 50 వేల విలువైన నోట్ల దండను అలంకరించిన నిర్వాహకులు

హైదరాబాద్,సెప్టెంబర్22,సామాన్యుడి అస్త్రం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో వి నాయక చవితి వేడుకల వేళ ఒక ఆసక్తికర ఉద ంతం చోటుచేసుకుంది. పట్టణంలోని బద్దిపోచమ్మ వీధిలో జీవైసీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వి



నాయకుని విగ్రహానికి రూ. 500 నోట్లతో రూ పొందించిన రూ.50 వేల విలువైన భారీ నోట్ల ద ండను నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో అల ంకరించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సత్వర న్యాయం

మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఇప్పుడు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి.ఈ సమావేశంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాంనాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీనాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారుఈ సందర్భంగా రాష్ట్రంలో క్రమంగా అయిదేండ్లలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. అక్కడ పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టిపెట్టాల్సిన అవసరముందని తెలిపారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీల మీటింగ్‌లు క్రమం తప్పకుండా జరిగేలా



చూడాలని సీఎం ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం, సహాయం, పునరావాసం వెంటనే అందేలా చూడాలని అధికారులకు సూచించారు. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్‌ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలన్నారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచార కేసులను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించి, బాధిత కుటుబాలకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ సొంత బిడ్డల్లా ఆదరణ..

దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటినుంచో సొంత బిడ్డల్లా ఆదరించిందని, అందుకే పల్లెపల్లెనా ఇప్పటికీ ఇందిరమ్మను తలుచుకుంటున్నారని అన్నారు. పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీదని గుర్తుచేశారు.ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే.. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో 31 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీలే ఉన్నారన్నారు. ఎస్టీల జనాభా 10 శాతం ఉంటే, వారికి 17 శాతం ఇండ్లను మంజూరు చేశామని వివరించారు.రాష్ట్రంలోని 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోందన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

ఏపీ పట్టణాలకు కొత్త కళ..

మొదటి పేజి తరువాయి

కుప్పం నుంచి లాంఛనంగా పనులను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కుల నిర్మాణం లక్ష్యం

శాంతిపురం వద్ద హంద్రీనీవా కాలువకు జలహారతి ఇవ్వనున్న ముఖ్యమంత్రి

ఈ నిధులతో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రోడ్ల నిర్మాణానికి రూ.4,656 కోట్లు, సెంట్రల్ మీడియన్ల ఏర్పాటుకు రూ.88 కోట్లు, కొత్త స్ట్రీట్ లైటింగ్ కోసం రూ.247 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.509 కోట్లు కేటాయించారు. ఈ కార్యక్రమం పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల మేర స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజ్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తాయి.పట్టణ స్థానిక సంస్థలపై ఒకేసారి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పనులను హెచ్ఏఎం పద్ధతిలో అమలు చేస్తోంది. ఈ విధానంలో కాంట్రాక్టర్లు తమ సొంత నిధులతో పనులు పూర్తిచేయగా, ప్రభుత్వం వారికి వార్షిక వాయిదాల రూపంలో చెల్లింపులు చేస్తుంది. కుప్పంలో పనులు ప్రారంభించిన తర్వాత సీఎం చంద్రబాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, మునిసిపల్ శాఖ అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేయనున్నారు.ఈ పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హంద్రీనీవా కాలువను సందర్శించి కృష్ణా జలాలకు సీఎం జలహారతి ఇవ్వనున్నారు. అనంతరం ఈసీ పౌల్ట్రీ షెడ్ కార్యక్రమం కింద ఎంపికైన కొందరు లబ్ధిదారులతో ముచ్చటించి, మధ్యాహ్నం పార్టీ కేడర్‌తో జరిగే సమావేశంలో పాల్గొననున్నారు.

నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

మొదటి పేజి తరువాయి

పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి ప్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండేవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్ఆర్ బీహెచ్ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు.పిఠాపురం పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ.34 కోట్లతో దేవాలయాల పునరుద్ధరణ, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులు పవన్ కల్యాణ్‌కు నాగలిని కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞతలు తెలిపారు.

నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు..

మొదటి పేజి తరువాయి

నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్‌పై ఏసీబీ దాడులు

రూ.80 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించిన అధికారులు

హైదరాబాద్, విశాఖ, ఇతర ప్రాంతాల్లో ఫ్లాట్లు, ప్లాట్లు, బంగారం

బ్యాంకుల్లో రూ.41 లక్షల నగదు, ప్రైవేటు సంస్థల్లో రూ.35 లక్షల పెట్టుబడులు

20 ఏళ్లుగా నిమ్స్‌లో పనిచేస్తున్న



లక్ష్మీభాస్కర్‌పై గతంలోనూ ఆరోపణలు

ఏసీబీ గుర్తించిన ఆస్తుల వివరాల ప్రకారం, కూకట్‌పల్లిలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లు, మణికొండ, పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో మరో ఐదు ఫ్లాట్లు ఉన్నాయి. వీటితో పాటు యాదాద్రి, నందిగామ, శామీర్‌పేటలో నాలుగు ఓపెన్ ప్లాట్లు, విశాఖపట్నంలో 800 గజాల స్థలం ఉన్నట్లు తేలింది. అలాగే, వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 41 లక్షల నగదు, పోస్టాఫీసు ఖాతాల్లో రూ. 12 లక్షల డిపాజిట్లు, ఒక ప్రైవేటు సంస్థలో రూ. 35 లక్షల పెట్టుబడులు ఉన్నట్లు అధికారులు కనుగొన్నారు. వీటితో పాటు 517 గ్రాముల బంగారం, మూడు కార్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.డాక్టర్ లక్ష్మీభాస్కర్ గత 20 ఏళ్లుగా నిమ్స్‌లో పనిచేస్తుండగా, గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనపై గతంలోనూ పలు ఆరోపణలు వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఏసీబీ అధికారులు లభ్యమైన ఆస్తుల పూర్తి విలువను అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు.

తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

మొదటి పేజి తరువాయి

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు.ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.



వినాయకుడి మెడలో నోట్ల దండ చోరీ..



మొదటి పేజి తరువాయి

అయితే, తెల్లవారుజామున సమయం చూసి అక్కడకు చేరుకున్న ఓ అపరిచిత వ్యక్తి ఆ నోట్ల దండను కాజేశాడు.అయితే, మండపం సమీపంలో ఉన్న యూత్ సభ్యులు ఆ చోరీ యత్నాన్ని వెంటనే గమనించారు. దీంతో భయపడి పారిపోతున్న నిందితుడిని యువకులు వెంబడించి, కొంతదూరంలోనే చాకచక్యంగా పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.50 వేల విలువైన నోట్ల దండను స్వాధీనం చేసుకుని, నిందితుడిని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అదుపులోకి తీసుకున్న యువకుడి నేపథ్యంపై విచారణ వేగవంతం చేశారు.

ఆదిలాబాద్ రిమ్స్‌లో ఘోర విషాదం

మొదటి పేజి తరువాయి

28 మంది చిన్నారులను సురక్షితంగా కాపాడిన సిబ్బంది

షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా

ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి, విచారణకు ఆదేశం

ప్రాథమిక సమాచారం ప్రకారం ఎయిర్ కండిషనర్ (ఏసీ)లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. కొద్దిసేపట్లోనే వార్డు మొత్తం దట్టమైన పొగ, అగ్నికీలలతో నిండిపోయింది. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.ఈ దురదృష్టకర ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై లోతుగా విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా ఎస్ఎన్‌సీయూలోని ఎలక్ట్రికల్ వ్యవస్థ, ఏసీ పరికరాలు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు సరిగ్గా ఉన్నాయా? లేదా? అనే కోణంలో దర్యాప్తు సాగనుంది. ఈ మరణాలకు సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా కారణమా? అనే అంశాన్ని కూడా తేల్చనున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.. విచారణకు ఆదేశం

రిమ్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు శిశువులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో ప్రభావితమైన మిగతా చిన్నారులందరికీ అత్యుత్తమ వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో ఫైర్, ఎలక్ట్రికల్ భద్రతా చర్యలను పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మాజీ మంత్రి జోగు రామన్న ప్రమాదం జరిగిన రిమ్స్‌ను సందర్శించి విచారం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో కఠిన నిబంధనలు

మొదటి పేజి తరువాయి

ప్రారంభంలో అవగాహన కార్యక్రమాలు, హెచ్చరికలతో సరిపెట్టిన జలమండలి, మార్పు రాకపోవడంతో జరిమానాలను భారీగా పెంచింది. నిబంధనల ఉల్లంఘన తీవ్రతను బట్టి రూ.1,000 నుంచి రూ.5,000, రూ.10,000, గరిష్ఠంగా రూ.20,000 వరకు జరిమానాలు విధిస్తున్నారు. పదేపదే నీటిని వృథా చేసేవారి నల్లా కనెక్షన్లను శాశ్వతంగా తొలగిస్తామని స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం జూబ్లీహిల్స్‌లోని రోడ్ నెం. 23లో ఫ్లోర్ క్లీనింగ్‌కు తాగునీరు వాడుతున్న పూర్ణిమ అనే వినియోగదారురాలికి రూ.20,000 జరిమానా విధించడం గమనార్హం.ఈ తనిఖీలను నగరం అంతటా విస్తరిస్తున్నారు. సోమవారం సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని ఎస్కే నగర్‌లో అక్రమంగా మోటార్ వాడుతున్నందుకు ఒకరికి రూ.5,000, అల్కాపురి యాదవ్ నగర్‌లో తాగునీటితో ఫ్లోర్ కడుగుతున్నందుకు మరొకరికి రూ.1,000 ఫైన్ వేశారు.నగరంలో పెరుగుతున్న నీటి డిమాండ్, ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, మంజీరా-సింగూరు జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం వల్లే ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. "ఈరోజు మనం వృథా చేసే ప్రతీ నీటి చుక్క, రేపు మరొకరి దాహార్తిని తీర్చగలదు" అని బోర్డు పేర్కొంది.

జూరాల కోసం బెంగళూరుకు తెలంగాణ మంత్రులు

మొదటి పేజి తరువాయి

కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సమావేశం కానున్న మంత్రులు

ఈ పర్యటనలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేల బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశం కానుంది. ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి జూరాల ప్రాజెక్టుకు సాగునీటిని విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయనున్నారు.అంతకుముందు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. జూరాల ప్రాజెక్టు నీటి అవసరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చల అనంతరం, కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు మంత్రుల బృందం నేడు సాయంత్రం బెంగళూరుకు పయనం కానుంది.

దళిత, గిరిజనుల దరికి ప్రగతి ఫలాలు: సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం



హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

సమాజంలో చిట్టచివరి వ్యక్తి ముంగిటకు అభివృద్ధి ఫలాలు చేరినప్పుడే ప్రజాపాలనకు అసలైన సార్థకత చేకూరుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. అణగారిన వర్గాలైన దళితులు, ఆదివాసీల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేస్తూ ఆయన నిర్వహించిన సమీక్షా సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

దామాషా ప్రకారం నిధులు -- గూడు కల్పన:

జనాభా నిష్పత్తికి అనుగుణంగా బడ్జెట్ నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. ప్రతిష్ఠాత్మక 'ఇందిరమ్మ ఇళ్ల' పథకంలో సింహభాగం నిరుపేదలకే కేటాయిస్తూ, ఎస్సీలకు 31 శాతం, ఎస్టీలకు 17 శాతం గృహాలను మంజూరు చేసినట్లు గుర్తుచేశారు.

పౌష్టికాహారం -- విద్య, క్రీడలు:

సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు 'సన్నబియ్యం'తో నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. దళిత, గిరిజన బిడ్డలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా క్రీడల వైపు కూడా సమానంగా ప్రోత్సహించాలని అధికారులకు పిలుపునిచ్చారు.

బాధితులకు తక్షణ భరోసా:

అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, నిబంధనల పేరుతో కాలయాపన లేకుండా బాధితులకు 'గ్రీన్ ఛానల్' ద్వారా తక్షణ పరిహారం అందజేస్తున్నామని సీఎం వివరించారు. అట్టడుగు వర్గాలకు ఆత్మగౌరవంతో కూడిన జీవనాన్ని అందించడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

జూరాల వేల జలజగడం.. జడ్చర్లలో కాషాయ కదనోత్సాహం



హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

పాలమూరు గడ్డపై కృష్ణా జలాల రాజకీయం భగ్గుమంటోంది. నెర్రలు బారిన నేలలను చూసి ఆయకట్టు రైతాంగం కన్నీరుమున్నీరవుతుంటే, పాలకుల ఉదాసీనతను ఎండగట్టేందుకు కదిలిన విపక్ష గొంతుకలను సంకెళ్లతో నొక్కేయడం సాధ్యమేనా? అన్నదాతల హక్కుల పోరాటాన్ని నిర్బంధాల ఉక్కుపాదంతో అణచివేయగలరా? ప్రస్తుతం తెలంగాణ గడ్డపై ఇదే చర్చ పెనుదుమారం రేపుతోంది.జడ్చర్ల వద్ద హైటెన్షన్.. రోడ్డుపై బైఠాయింపు : జూరాల ప్రాజెక్టు నుంచి తక్షణమే నీటిని విడుదల చేసి ఎండుతున్న పైర్లను రక్షించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ 'చలో జూరాల'కు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో జలాశయం దిశగా కదులుతున్న బీజేపీ ముఖ్య నేత రాంచందర్‌రావును జడ్చర్ల వద్ద పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆగ్రహోదగ్రులైన కార్యకర్తలు జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. అరెస్టులతో తమ సంకల్పం ఆగదని, రైతు ప్రయోజనాలే పరమావధిగా పోరాటం కొనసాగుతుందని కమల శ్రేణులు స్పష్టం చేశాయి.ఎక్కడికక్కడ ముందస్తు నిర్బంధాలు : మరోవైపు పోలీసు యంత్రాంగం తెల్లవారుజాము నుంచే గృహనిర్బంధాల పర్వానికి తెరలేపింది. డీకే సిద్ధారెడ్డి, బండల వెంకటరాములు, వెంకటేశ్వర్‌రెడ్డిలతో పాటు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులును ఇళ్ల వద్దే నిలువరించారు. ప్రజాస్వామ్యయుత నిరసనలను తొక్కిపెట్టడం నియంతృత్వ పోకడేనని విపక్షాలు దుయ్యబట్టాయి. ఖాకీల పహారా నడుమ పాలమూరు ప్రాజెక్టుల రాజకీయ రణం మునుపెన్నడూ లేనంతగా వేడెక్కింది.



మన సంస్కృతి ప్రతిబింబించాలి

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రాయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ ప్రతీకలుగా నిలవాలి
సమగ్ర ప్రణాళికతో పనులు చేపట్టాలి
అధికారులకు సీఎం ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 22 సామాన్యుడి అస్త్రం

: ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో) తెలంగాణ సంస్కృతి(కి ప్రతీకలుగా నిలవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతికి ప్రతిరూపాలుగా ఉన్న కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి దేవాలయం శిల్ప వాస్తుకళలను పరిశీలించి, అవి ప్రతిబింబించేలా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు.ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు నిర్మించే ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహం, రహదారుల మళ్లింపు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగునీటి పైపులైన్ల మార్పు అంశాలను అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించాలని, వాటిని సమీప జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా పనులు చేపడితే, అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు.విద్యుత్, ఆర్ అండ్ బీ, తాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ అధికారులు సమావేశమై బీఎస్ఎన్ఎల్ అధికారులతో చర్చించి, ఏకకాలంలో పనులు సాగేలా చూడాలని సూచించారు. ప్రస్తుత అవసరాలనే కాకుండా భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని పనులు ముందుకు సాగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సి వస్తే, విమానాశ్రయాల ప్రాంగణం లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి ప్రవాహాలను మళ్లించేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండడంతో పాటు సమీపంలోని ముఖ్య రహదారులకు అనుసంధానించేలా నిర్మించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు పెద్దపీట వేయాలని ఆదేశించారు.పలు ఆకృతుల్లో మార్పులను సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్, పవర్ గ్రిడ్ ఈడీ డొమన్ యాదవ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎయిర్ కమోడొర్ రాహుల్ శుక్లా, ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి, స్థపతి ఈమని శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్



రాజకీయ లబ్ధికోసమే కృష్ణా జలాలపై బీఆర్ఎస్ రాద్ధాంతం
మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 22సామాన్యుడి అస్త్రం

: కృష్ణా జలాల(విషయంలో తెలంగాణకు మరణ శాసనం రాసింది కేసీఆరేన మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. జూరాలలో నీటి మట్టం, నిల్వ సామర్థ్యంపై హరీశ్‌రావు), కేటీఆర్), బీఆర్ఎస్ నాయకులకు అవగాహన లేదని విమర్శించారు. వచ్చే కాలంలో తాగునీరు ఎలా ఇవ్వాలన్న దానిపై మాట్లాడటం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా జూరాల నీటిని తాగునీటి కోసం నిల్వ ఉంచితే.. తాము రాజకీయం చేయలేదని అన్నారు. రైతులు సమన్వయం పాటించాలని చేతులు జోడించి అడిగితే తన మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించారని అన్నారు.రైతులకు ద్రోహం చేసినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు) ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. పాలమూరు జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. కుర్చీ వేసుకుని కూర్చొని పాలమూరు కడతానని కేసీఆర్.. నోరు తెరిస్తే అబద్ధాలేనన్నారు. ఎల్ నినోను ఎదుర్కోవడంపై బీఆర్ఎస్ సలహాలు, సూచనలు ఇవ్వాలి తప్ప రాజకీయం చేస్తే తగినశాస్తి జరుగుతుందని మంత్రి శ్రీహరి హెచ్చరించారు.

కర్ణాటకతో సీఎం మాట్లాడారు: మంత్రి జూపల్లి

జూరాలకు నీటి కోసం కర్ణాటక ముఖ్యమంత్రితో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇప్పటికే మాట్లాడారని, 20వ తేదీనే కర్ణాటక సీఎంకు లేఖ రాశారని మంత్రి జూపల్లి కృష్ణారావుతెలిపారు. జూరాలలో ప్రస్తుత పరిస్థితికి గత ప్రభుత్వమే కారణమన్నారు. జూరాలలో 2.5 టీఎంసీలు సిల్ట్ ఉంది. మరో మూడు టీఎంసీలు డెడ్ స్టోరేజ్. మరో 2.5 టీఎంసీలు తాగునీటి కోసం కేటాయించినవని, 1 టీఎంసీ ఆవిరిగా మారుతుందని తెలిపారు. మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ రిజర్వాయర్లు కట్టిన కేసీఆర్.. 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్న జూరాల కోసం అదనంగా ఎందుకు రిజర్వాయర్లు కట్టలేదన్నారు.7 టీఎంసీలతో 6 లక్షల ఎకరాల సాగు ఎలా అవుతుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణా జలాల్లో వాడుకున్న అత్యధిక వాటా 33 శాతమేనని, ఆంధ్రప్రదేశ్ 77 శాతం వాడుకుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో తెలంగాణ దాదాపు 45 శాతం వాటా వాడుకుంటోందన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని కేసీఆర్, హరీశ్‌రావు సంతకం చేస్తే.. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి కృష్ణా జలాల్లో 69 శాతం కోసం న్యాయపోరాటం చేస్తున్నారని తెలిపారు.

గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించాలి..

ఆలయ నిర్మాణం గడువులోగా పూర్తి చేయాలి
పుష్కరాలకు ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు
మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జయశంకర్ భూపాలపల్లి సామాన్యుడి అస్త్రం

: కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేసి, వచ్చే ఏప్రిల్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. కాళేశ్వరంలోని దేవస్థానం ఈవో కార్యాలయంలో రెవెన్యూ,పోలీస్,అటవీ,దేవాదాయ,ఆర్‌అండ్ బి, ఇరిగేషన్,పీఆర్,విద్యుత్తు,ఆర్ డబ్ల్యూ ఎఎస్,ఆర్టీసీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణం,అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా రాజీపడరాదని స్పష్టం చేశారు. దేవుడి నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.1,000 కోట్ల అంచనా వ్యయంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుష్కరాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.అభివృద్ధి పనులకు అవసరమైన మట్టి సేకరణతో పాటు ఇతర అనుమతుల ప్రక్రియను అటవీ శాఖ అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని కోరారు. పనుల ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంజినీరింగ్ అధికారులు కాళేశ్వరంలోనే ఉంటూ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పనుల పురోగతిని కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరమైన సమన్వయం చేయాలని సూచించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి కాళేశ్వరం క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.అంతకు ముందు ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు.అంతరం ఈఓ కార్యాలయంలో వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న పనులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరి, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం..

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం
వాయుగుండం ప్రభావంతో తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన
ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 20 జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక
అధికారులను అప్రమత్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, మల్కాజిగిరి, బోయిన్‌పల్లి, అంబర్‌పేట, కోఠి, లక్డీకాపూల్ వంటి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై వర్షపు నీరు భారీగా చేరడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా షేక్‌పేట పరిసర ప్రాంతాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వాయుగుండం ప్రభావంతో మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం సహా ఎనిమిది జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేయగా, మరో 20 జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేసింది.భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. సహాయక బృందాలు, కంట్రోల్ రూమ్‌లు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ ఓయోలో విశాఖ యువతి అనుమానాస్పద మృతి.. ప్రియుడు పరారీ!



మాదాపూర్ ఓయో హోటల్‌లో యువతి అనుమానాస్పద మృతి
ప్రియుడితో కలిసి హోటల్‌కు రాగా, తెల్లారేసరికి శవంగా యువతి
మృతురాలి శరీరంపై గాయాలు, గదిలో రక్తపు మరకల గుర్తింపు
ఘటన జరిగిన తర్వాత ఆసుపత్రి నుంచి పరారైన ప్రియుడు
అనుమానాస్పద మృతిగా కేసు నమోదు..

ప్రియుడి కోసం పోలీసుల గాలింపు

హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఓ యువతి అనుమానాస్పద రీతిలో మృతి చెందడం కలకలం రేపుతోంది. సిద్ధిఖీ నగర్‌లోని ఓ ఓయో హోటల్‌లో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రియుడితో కలిసి హోటల్‌కు వచ్చిన యువతి మరణించడం, అనంతరం అతను పరారీ కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన షారోన్ నిఖితా టోప్నో, తన ప్రియుడు శ్రీనివాస రవితేజతో కలిసి మాదాపూర్‌లోని ఓయో హోటల్‌లో రూమ్ నంబర్ 303 బుక్ చేసుకుంది. అయితే, అర్ధరాత్రి సమయంలో రవితేజ హోటల్ సిబ్బంది వద్దకు వచ్చి, తనతో ఉన్న నిఖితా అపస్మారక స్థితిలోకి వెళ్లిందని చెప్పాడు. సిబ్బంది సహాయంతో ఆమెను హుటాహుటిన కొండాపూర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి విచారణ ప్రారంభించారు. మృతురాలి ముఖం, తల భాగంలో గాయాలు, వాపులు ఉండటంతో దీనిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించగా, వారు బస చేసిన గదిలోని గోడలు, బెడ్‌షీట్‌పై రక్తపు మరకలు కనిపించాయి. గదిలో ఖాళీ బీర్, విస్కీ బాటిళ్లు కూడా లభ్యం కావడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.నిఖిత మరణించిన విషయం తెలియగానే రవితేజ ఆస్పత్రి నుంచి పరారయ్యాడు. దీంతో అతనిపై అనుమానాలు మరింత బలపడ్డాయి. అతని ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. రవితేజ ఫోన్ సిగ్నల్స్ చివరిసారిగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద నమోదై, ఆ తర్వాత స్విచ్ఛాఫ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం క్లూస్ టీమ్ హోటల్ గదిలో కీలక ఆధారాలను సేకరిస్తోంది. హోటల్ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు విశ్లేషిస్తున్నారు.

జూరాలకు నీళ్లివ్వండి.. కర్ణాటక సీఎంకు రేవంత్ ఫోన్

జూరాలకు 5 టీఎంసీల నీరు ఇవ్వాలని కోరిన రేవంత్
నీటి విడుదలకు శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం
బెంగళూరులో శివకుమార్‌తో మంత్రులు, ఎమ్మెల్యేల భేటీ
విడతల వారీగా నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి
జూరాల నీటి కోసం రైతుల ఆందోళన

హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం



ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జూరాల ప్రాజెక్టుకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కోరారు. మంగళవారం ఫోన్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఆయనకు వివరించారు.జూరాల నుంచి సాగునీరు అందక ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఐదు టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మేగా రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కర్ణాటక సీఎంతో చర్చించాల్సిన అంశాలపై వారితో మాట్లాడారు.అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరుకు బయలుదేరారు. మంగళవారం రాత్రి 8 గంటలకు శివకుమార్‌తో భేటీ కానున్నారు. జూరాలకు నీరు ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఐదు టీఎంసీల నీటిని ఒకేసారి కాకుండా విడతల వారీగా విడుదల చేయాలని కోరనున్నారు.జూరాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రైతులు ఇప్పటికే ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలకు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. దీంతో జూరాల నీటి వ్యవహారం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

కొత్త పెన్షన్స్ ఇచ్చేందుకు ముహూర్తం ఫిక్స్!



హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వస్తుంది. ముఖ్యంగా నిరుపేదల జీవితాలలో వెలుగు నింపే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా చాలా కాలంగా కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు శుభవార్త చెప్పింది. త్వరలో వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు పచ్చ జెండా ఊపింది.పేదలకు, అర్హులైన కుటుంబాలకు దసరా పండుగకు ముందే తీపి కబురు చెప్పింది. కొత్త పెన్షన్ల పంపిణీని అక్టోబర్ నెల నుంచే ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు ఊరట కలిగించేలా వెరిఫికేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, వివిధ వర్గాల నుంచి అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో త్వరగా పరిశీలించాలని కలెక్టర్లు, అధికారులను కోరింది. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకుని జాబితాలు సిద్ధం చేయాలని స్పష్టం చేసింది. దసరా నాటికి అర్హుల ఖాతాల్లో సొమ్ము జమ కావాలని లక్ష్యం పెట్టుకుంది.ఈ దఫాలో తెలంగాణా ప్రభుత్వం ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఏ ఒక్క అర్హురాలూ నష్టపోకుండా పారదర్శకంగా పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వం సూచించింది. వృద్ధాప్య, వికలాంగ, చేనేత, గీత కార్మికుల వంటి వర్గాల అర్జీలను కూడా వేగంగా పరిశీలించనున్నారు. రాజకీయ జోక్యం లేకుండా కేవలం నిబంధనలు, అర్హతల ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది.జిల్లా కలెక్టర్లు మండలాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ పనులను ముమ్మరం చేస్తున్నారు. పండుగ వేళ పేద కుటుంబాల ముఖాల్లో చిరునవ్వులు తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక ఈ విషయాన్ని మంత్రి సీతక్క వెల్లడించారు. రాబోయే దసరా పండుగకు ముందే ఒంటరి మహిళలు, వితంతువులకు కొత్త సామాజిక పింఛన్లు పంపిణీ చేసేలా క్షేత్రస్థాయి పరిశీలనను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని కేటాయించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌ను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకంలో భాగంగా అర్హులైన అభ్యర్థులందరికీ త్వరలోనే పింఛన్లు అందుతాయని హామీ ఇచ్చారు.

స్మార్ట్ సిటీగా నల్గొండ.. అభివృద్ధి పనులపై మంత్రి తీపికబురు!




హైదరాబాద్,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

స్మార్ట్ సిటీగా నల్గొండ మారుతుంది. నల్గొండ రూపురేఖలు మార్చటానికి సీఎం రేవంత్ సహకారంతో ఎంతో కృషి చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండ కార్పొరేషన్ లో అన్ని సౌకర్యాలు కల్పించి స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడమే కాక కేంద్రం నుంచి మరిన్ని బెస్ట్ కార్పొరేషన్ అవార్డులు కూడా అందుకుంటామని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. హైదరాబాద్ తర్వాత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నల్లగొండ అభివృద్ధికి కృత నిశ్చయంతో ఉన్నామని మంత్రి తెలిపారు.నల్గొండ జిల్లా కేంద్రంలోనీ క్యాంపు కార్యాలయం వద్ద నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పరిశుభ్రతకు సంబంధించి కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు వెట్టింగ్ మెషిన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటైన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ నల్లగొండ ను ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు.నగరంలో 24 గంటలు తాగునీరు అందించేందుకు 83 కోట్ల రూపాయలతో ఇప్పటికే టెండర్లు కూడా పిలవడం జరిగిందన్నారు. నల్గొండ కార్పొరేషన్లో ఎస్ డి ఎఫ్ నిధులతో 63 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని, అలాగే తక్కిన డివిజన్లలో కూడా రోడ్లతో పాటు, డ్రైన్లు నిర్మిస్తామని, 6 నెలల్లో ఎస్టిపి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. నల్గొండ కార్పొరేషన్ కు అన్ని రకాల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేసి ఉత్తమ కార్పొరేషన్ అవార్డు కూడా తీసుకుంటామనే నమ్మకం తనకున్నట్లు మంత్రి తెలిపారు. నల్గొండ కార్పొరేషన్ ఇటీవల స్వచ్ఛ అవార్డు అందుకుందని మంత్రి తెలిపారు. నల్గొండ కార్పొరేషన్ ఇటీవల క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ లో జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు సాధించి కేంద్ర ప్రభుత్వం నుంచి డిల్లీలో అవార్డు కూడా అందుకుందని ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవ చేస్తూ, పట్టణాన్ని చెత్త రహిత నగరంగా తీర్చి దిద్ది మరిన్ని జాతీయ స్థాయి అవార్డులు తీసుకుంటామని మంత్రి తెలిపారు.నల్లగొండ నగరంలో భారీ వాహనాల వచ్చే శబ్ద, వాయు కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పట్టణ పరిధిలో 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, అలాగే డ్రైనేజీ, ఎస్ టి పి పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలు, ఆధునిక సదుపాయాలతో నల్లగొండ మోడరన్ ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

తిరువూరులో సీడ్ యాక్సిస్ రోడ్ల తరహాలో అభివృద్ధికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన

తిరువూరులో మధిర ప్రధాన రహదారి ఆధునికీకరణ పనులకు శ్రీకారం
రూ. 14 కోట్ల పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన చంద్రబాబు
ప్రత్యక్షంగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి



అమరావతి,సెప్టెంబర్22,(సామాన్యుడి అస్త్రం

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. తిరువూరు పట్టణంలోని మధిర ప్రధాన రహదారి ఆధునీకరణ, విస్తరణ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్' విధానంలో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. సచివాలయం నుంచి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయగా, స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు మధిర రోడ్డు వద్ద ప్రత్యక్షంగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని ప్రపంచ స్థాయి ఐఎస్‌బీ రోడ్లు, రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సిస్ రోడ్ల నమూనాలో తిరువూరు మధిర రహదారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ రూ.14 కోట్ల ప్రాజెక్టు పూర్తయితే తిరువూరు పట్టణ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని... ప్రయాణికులు, స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా డప్పు కొట్టి, నృత్యం చేస్తూ కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఏ. కుమార్, మున్సిపల్ కమిషనర్ కె. మనోజ్, టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాయుగుండం ఎఫెక్ట్.. హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు



ఏపీపై వాయుగుండం ప్రభావం.. పలు జిల్లాలకు వర్ష సూచన
శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు భారీ వర్షాల హెచ్చరిక
ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన హోంమంత్రి అనిత
ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశం

అమరావతి,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. నేడు, రేపు శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు ఉన్న పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ మోస్తరు వర్షపాతం నమోదవుతుందని అధికారులు తెలిపారు. వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో హోంమంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 24 గంటల పాటు కంట్రోల్ రూమ్‌లను అందుబాటులో ఉంచి, ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. భారీ వర్షాలు, గాలుల కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. చెట్లు, భారీ హోర్డింగ్‌లు, శిథిలావస్థలో ఉన్న భవనాల వద్ద ఎవరూ ఉండవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా ఉండాలని కోరారు.

డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

ఎక్కడున్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరిక
తనపై కోపం ఉంటే నేరుగా తేల్చుకోవాలని సవాల్

అమరావతి,సెప్టెంబర్22,(సామాన్యుడి అస్త్రం



ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలోనే కాదు.. అండమాన్, ఆస్ట్రేలియాలో ఉన్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరించారు. తనపై కోపం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని అన్నారు. డేట్, టైమ్ ఫిక్స్ చేసుకుని మాట్లాడుకుందామని చెప్పారు. డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు.

చంద్రబాబుపై ఒక్క కేసైనా నిరూపించారా?

తమది నీతి, నిజాయతీలతో బతికిన కుటుంబమని లోకేశ్ అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారని చెప్పారు. ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు ఎందుకు భయపడతామని ప్రశ్నించారు. జగన్‌పై విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

డీఎస్సీపై వైసీపీ 300 కేసులు

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ప్రకటించలేదని, ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని లోకేశ్ విమర్శించారు. బాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని తెలిపారు. దాన్ని ముందుకు సాగనీయకుండా వైసీపీ నాయకులు 300 కేసులు వేశారని చెప్పారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. వారికి అమరావతిలో అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని అన్నారు.

జగన్‌పై లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు

అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్ అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం ఆయనకు ఉందంటూ విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు వచ్చి డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

టీడీపీకి సేవే లక్ష్యం

టీడీపీలో తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ నాయకత్వ లక్ష్యమని చెప్పారు. పరిటాల శ్రీరామ్ లాంటి యువ నాయకత్వం పార్టీలో ఉందన్నారు. వైసీపీ నాయకత్వానికి, టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే పార్టీ ముందుకు సాగుతోందన్నారు.

పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం

కార్యకర్తే అధినేత నినాదాన్ని ఆచరణలో అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరని అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తీసుకొచ్చామని తెలిపారు. రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నామని చెప్పారు. కార్యకర్తల ఆరోగ్యాన్ని చూసుకునే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.

పనిచేస్తే పదవులు వస్తాయి

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తిస్తామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు తాము చేస్తున్న కార్యక్రమాలను మై టీడీపీ యాప్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయని అన్నారు. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం

కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ వెళ్తోందని లోకేశ్ చెప్పారు. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని అన్నారు. రాప్తాడు ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడులు తీసుకురావడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉందని చెప్పారు.

స్థానిక ఎన్నికల్లో 94 శాతానికి పైగా గెలవాలి..



ఎన్నికలకు ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచన
టీడీపీకి కోటి ఆరు లక్షల మంది సభ్యులున్నారని వెల్లడి
జనసేన, బీజేపీతో కలిసి ముందుకు సాగాలని సూచన
కూటమిలో సమస్యలను చర్చలతో పరిష్కరించుకోవాలని పిలుపు
కష్టపడే కార్యకర్తలను గుర్తించి గౌరవిస్తామన్న లోకేశ్

అమరావతి,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 94 శాతానికి పైగా స్థానాలను కైవసం చేసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం కోసం ఇప్పటినుంచే కష్టపడి పనిచేయాలని సూచించారు. అనంతపురం జిల్లా రాప్తాడులో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడారు.టీడీపీకి కోటి ఆరు లక్షల మంది సభ్యులు ఉన్నారని లోకేశ్ తెలిపారు. ఇప్పుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా తమ కుటుంబంలో భాగమయ్యారని, బీజేపీ కూడా కూటమిలో కలిసి పనిచేస్తోందని చెప్పారు. మూడు పార్టీలు కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని లోకేశ్ సూచించారు. "ఎన్నికలు.. తగ్గేదేలే" అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి గౌరవిస్తామని చెప్పారు. ప్రజల్లో ఉంటూ వారికి సేవ చేయాలని సూచించారు.కూటమిలో ఏవైనా సమస్యలు ఉంటే నాలుగు గోడల మధ్య కూర్చొని చర్చించుకుని పరిష్కరించుకోవాలని లోకేశ్ అన్నారు. ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ దానికి కట్టుబడి ఉండాలని సూచించారు. మూడు పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగితే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని చెప్పారు.గతంలో పార్టీ కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్న లోకేశ్.. వారి కష్టాన్ని ప్రజా సేవ ద్వారా గౌరవించాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 94 శాతానికి మించి స్థానాలు సాధించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.

'ఇంత పెద్ద ఆరోపణలు వస్తున్నా ఎందుకు మౌనం?'



మద్యం కుంభకోణంపై జగన్ స్పందించాలన్న అచ్చెన్న
రూ.3,200 కోట్ల అక్రమాలు జరిగాయని ఆరోపణ
సత్యప్రసాద్ వాంగ్మూలాన్ని ప్రస్తావించిన మంత్రి

అమరావతి,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

మద్యం కుంభకోణం ఆరోపణలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. 2019 ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన జగన్.. అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం వ్యాపారాన్ని ప్రోత్సహించారని విమర్శించారు.ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో రూ.3,200 కోట్ల మేర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం సిట్ దర్యాప్తు చేపట్టిందని చెప్పారు. సిట్ దర్యాప్తులో మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలపై పలు అంశాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.మాజీ ఏపీఎస్‌బీసీఎల్ ఓఎస్డీ డి.సత్యప్రసాద్ ఏసీబీ కోర్టులో ఇచ్చిన వాంగ్మూలాన్ని అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలు అప్పటి ముఖ్యమంత్రి నివాసంలోనే తీసుకున్నట్లు ఆయన వాంగ్మూలంలో పేర్కొన్నారని చెప్పారు. ఈ ఆరోపణలపై జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు. సత్యప్రసాద్ గతంలో ప్రభుత్వ వ్యవస్థలో కీలక బాధ్యతల్లో పనిచేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఇప్పుడు ఆయన వాంగ్మూలాన్ని ప్రశ్నించడం సరికాదని అన్నారు.మద్యం సరఫరాలో నగదు లావాదేవీలపై కూడా అచ్చెన్నాయుడు ప్రశ్నలు లేవనెత్తారు. 2019-24 మధ్య మద్యం విక్రయాలు, బ్రాండ్ల ఎంపిక, సరఫరా విధానంలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మద్యం రవాణా కాంట్రాక్టుల్లోనూ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. రవాణా టెండర్లలో అవకతవకలతో రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.192 కోట్ల నష్టం జరిగిందన్న దర్యాప్తు ఆరోపణలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఆరోపణలపైనా జగన్ సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు కోరారు. మద్యం విధానంలో జరిగినట్లు చెబుతున్న అక్రమాలు, నగదు లావాదేవీలు, సరఫరా వ్యవహారాలపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. "ఇంత పెద్ద ఆరోపణలు వస్తున్నా ఎందుకు స్పందించడం లేదు?" అంటూ ప్రశ్నించారు.

కారణాలు చెప్పకపోతే అరెస్టు చెల్లదు..



అరెస్టుకు కారణాలు రాతపూర్వకంగా చెప్పకపోతే అది చెల్లదన్న సుప్రీంకోర్టు

నిబంధనలు మీరిన అరెస్టు అక్రమం, రాజ్యాంగ విరుద్ధమని స్పష్టీకరణ

ఉల్లంఘనలకు పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరిక

మళ్లీ అరెస్టు చేయాలంటే కోర్టు అనుమతి తప్పనిసరన్న ధర్మాసనం

పంజాబ్ నేత జస్కరన్ జీత్ సింగ్ కేసులో సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

వ్యక్తిగత స్వేచ్ఛ, పౌరుల హక్కుల పరిరక్షణకు సంబంధించి సుప్రీంకోర్టు సోమవారం (సెప్టెంబరు 21) ఒక చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఏ వ్యక్తినైనా అరెస్టు చేసేటప్పుడు, అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా, ఆ వ్యక్తికి అర్థమయ్యే భాషలో తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేసింది. అలా చేయని పక్షంలో ఆ అరెస్టు చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం అవుతుందని తేల్చిచెప్పింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(1), ఆర్టికల్ 21 కింద పౌరులకు లభించిన ప్రాథమిక హక్కు అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ అతుల్ ఎస్. చందూర్కర్ ధర్మాసనం పేర్కొంది.పంజాబ్‌కు చెందిన శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఏడీ) నేత జస్కరన్ జీత్ సింగ్ డియోల్‌ను పోక్సో చట్టం కింద అరెస్టు చేసిన కేసులో ఈ తీర్పు వెలువడింది. 2026 మే 17న పంజాబ్ పోలీసులు ఆయనను అరెస్టు చేసినప్పుడు, కారణాలను లిఖితపూర్వకంగా ఇవ్వలేదు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, ఇది రాజ్యాంగ ఉల్లంఘనగా పరిగణించి అరెస్టును రద్దు చేసింది.ఈ నిబంధన కేవలం సాధారణ ఐపీసీ కేసులకే కాకుండా పోక్సో, పీఎంఎల్ఏ, ఉపా వంటి కఠినమైన ప్రత్యేక చట్టాల కింద చేసే అరెస్టులకు కూడా వర్తిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. అరెస్టు తర్వాత ఛార్జ్‌షీట్ దాఖలు చేసినంత మాత్రాన, అక్రమ అరెస్టు చట్టబద్ధం కాదని తేల్చిచెప్పింది. నిబంధనలను ఉల్లంఘించి అరెస్టు చేసిన పోలీసు అధికారిపై తప్పనిసరిగా శాఖాపరమైన విచారణ జరపాలని ఆదేశించింది.ఒకవేళ అరెస్టు చట్టవిరుద్ధమని తేలి వ్యక్తి విడుదలయ్యాక, మళ్లీ అరెస్టు చేయాల్సి వస్తే ఉన్నతాధికారి అనుమతి, మేజిస్ట్రేట్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కఠిన నిబంధనలు విధించింది. "రాజ్యాంగం కల్పించిన రక్షణ కవచాలతో మేం జోక్యం చేసుకోలేం" అని వ్యాఖ్యానించిన ధర్మాసనం, ఈ తీర్పు కాపీని అన్ని రాష్ట్రాల డీజీపీలకు, హైకోర్టులకు పంపాలని ఆదేశించింది.

కావేరీ జలాల వివాదంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు: ప్రైవేటు సంస్థల రిట్ పిటిషన్ కొట్టివేత

కర్ణాటకకు అదనంగా 70 టీఎంసీల నీటిని కేటాయించాలంటూ సుప్రీంలో పిటిషన్

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో థర్డ్ పార్టీల జోక్యాన్ని అంగీకరించబోమన్న సుప్రీంకోర్టు

పోరాడే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్22,సామాన్యుడి అస్త్రం

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న కావేరీ నదీ జలాల వివాదంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన ఉత్తర్వులను వెలువరించింది. కర్ణాటక రాష్ట్రానికి అదనంగా 70 టీఎంసీల నీటిని కేటాయించాలంటూ ఒక ప్రైవేటు సంస్థ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం... దానిని తీవ్రంగా పరిగణిస్తూ కొట్టివేసింది. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో ఏ విధమైన థర్డ్ పార్టీలు లేదా ప్రైవేటు సొసైటీలు, వ్యక్తులు జోక్యం చేసుకోవడాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది.కేవలం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే మాట్లాడే, పోరాడే హక్కు ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇటువంటి థర్డ్ పార్టీ పిటిషన్లను విచారిస్తూ పోతే వివాదాలు ఎప్పటికీ ముగియవని అభిప్రాయపడింది. తమిళనాడుకు 15 రోజుల పాటు ప్రతిరోజూ 3,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ నదీజలాల నిర్వహణ అథారిటీ జులై 28న కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది.మరోవైపు, కర్ణాటకలో కరవు పరిస్థితుల కారణంగా ఈ నీటి విడుదలను వ్యతిరేకిస్తూ అక్కడి రైతులు, కన్నడ సంఘాలు నిరసనలు కొనసాగిస్తున్నాయి. ఇంకోవైపు, ఈ వ్యవహారంలో తమిళనాడుకు చెందిన విజయ్ సర్కార్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



విదేశీ ఉద్యోగాల మోసాలు.. రాష్ట్రాలకు కేంద్ర హోం శాఖ కీలక హెచ్చరిక

విదేశీ ఉద్యోగాల పేరుతో పెరుగుతున్న మోసాలపై రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరిక

అధిక జీతాల ఆశ చూపి సైబర్ నేరగాళ్లుగా మారుస్తున్నారని వెల్లడి

నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశం

సోషల్ మీడియా, జాబ్ పోర్టల్స్‌పై నిఘా పెట్టాలని కీలక సూచన

అక్రమ ఏజెంట్లను గుర్తించేందుకు గ్రామ పంచాయతీల సహాయం తీసుకోవాలని సలహా



న్యూఢిల్లీ,సెప్టెంబర్22సామాన్యుడి అస్త్రం

విదేశీ ఉద్యోగాల పేరిట సాగుతున్న మానవ అక్రమ రవాణా, మోసాలు ఆందోళనకరంగా పెరిగిపోతుండటంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేస్తూ కీలక మార్గదర్శకాలతో కూడిన అడ్వైజరీని జారీ చేసింది. నకిలీ ఏజెంట్లపై ఉక్కుపాదం మోపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అధిక వేతనాలు ఆశచూపి అమాయకులను ప్రలోభపెడుతున్న మోసగాళ్లు, వారిని అక్రమ మార్గాల్లో ("డాంకీ రూట్స్") విదేశాలకు తరలిస్తున్నారని కేంద్రం తన నివేదికలో పేర్కొంది. అక్కడ బాధితులను బంధించి, బలవంతంగా సైబర్ నేరాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల్లోకి నెడుతున్నారని హెచ్చరించింది. ఇటీవలి కాలంలో ఈ తరహా మోసాలు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించింది.ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలను కేంద్రం నిర్దేశించింది. సోషల్ మీడియా, జాబ్ పోర్టల్స్‌లో వస్తున్న అనుమానాస్పద ఉద్యోగ ప్రకటనలపై సైబర్ సెల్స్ ద్వారా నిఘా ఉంచాలని సూచించింది. బాధితుల నుంచి డిజిటల్ సంభాషణలు, నగదు చెల్లింపుల రికార్డులను కీలక ఆధారాలుగా వెంటనే సేకరించాలని ఆదేశించింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ అనుమతి లేకుండా నడుస్తున్న ఏజెన్సీలను తక్షణమే మూసివేయాలని స్పష్టం చేసింది.నకిలీ ఏజెంట్లపై మానవ అక్రమ రవాణా నిరోధక చట్టం (యాంటీ ట్రాఫికింగ్) కింద కఠిన కేసులు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించింది. అక్రమ వలసల ముప్పుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ 'ఇ-మైగ్రేట్' పోర్టల్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించింది. అనధికార ఏజెంట్లను గుర్తించే ప్రక్రియలో గ్రామ పంచాయతీలను సైతం భాగస్వాములను చేయాలని కేంద్రం పేర్కొంది.

అలర్ట్: చర్చలు విఫల.. 5 రోజులు బ్యాంకులు బంద్!



దేశవ్యాప్త సమ్మెకు బ్యాంకు సంఘాల పిలుపు

సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె

శని, ఆదివారాలతో కలిపి మొత్తం ఐదు రోజులు బ్యాంకులు బంద్

వారానికి 5 రోజుల పని ప్రధాన డిమాండ్‌గా ఉన్న యూనియన్లు

లావాదేవీలు ముందుగానే పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచన

న్యూఢిల్లీ,సెప్టెంబర్22,(సామాన్యుడి అస్త్రం

దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడనుంది. బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫలితంగా సెప్టెంబర్ చివరి వారంలో వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి.వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాంకు సంఘాలు కొంతకాలంగా నిరసనలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక శాఖ సూచన మేరకు మంగళవారం డిప్యూటీ లేబర్ కమిషనర్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు. ఐదు రోజుల పని విధానం అంశం పరిశీలనలో ఉందని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, స్పష్టమైన హామీ లభించకపోవడంతో యూనియన్లు అసంతృప్తి వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సమ్మె చేపట్టాలని నిర్ణయించాయి. సమ్మెకు ముందు సెప్టెంబర్ 26, 27 తేదీల్లో శని, ఆదివారాలు కావడంతో బ్యాంకులకు సాధారణ సెలవులు ఉన్నాయి. దీంతో మొత్తం ఐదు రోజుల పాటు బ్యాంకింగ్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఇదే డిమాండ్లతో ఈ నెల 11న కూడా బ్యాంకు సంఘాలు సమ్మె నిర్వహించిన విషయం విదితమే. ఈ పరిణామాల దృష్ట్యా, వినియోగదారులు తమ ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

కర్ణాటకలో 'వందేమాతరం' వివాదం.. డీకే శివకుమార్ ప్రభుత్వానికి గవర్నర్ వార్నింగ్

'వందేమాతరం' గీతంపై కర్ణాటక ప్రభుత్వానికి గవర్నర్ లేఖ

గీతాన్ని రెండు చరణాలకే పరిమితం చేయడంపై తీవ్ర అభ్యంతరం

ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టీకరణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనవసర వివాదాలు తలెత్తుతాయని హెచ్చరిక

కేంద్ర మార్గదర్శకాలను పాటించాలని ప్రభుత్వానికి సూచన

న్యూఢిల్లీ,సెప్టెంబర్22,సామాన్యుడి అస్త్రం



జాతీయ గీతం 'వందేమాతరం' గానంపై కర్ణాటక ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు వివాదాస్పదంగా మారాయి. ఈ వ్యవహారంపై రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో 'వందేమాతరం' గీతాన్ని కేవలం రెండు చరణాలకే పరిమితం చేయడాన్ని తప్పుబడుతూ ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ఆయన లేఖ రాశారు. ఈ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని, వీటిని వెంటనే పునఃపరిశీలించాలని ఆయన కోరారు.2026 సెప్టెంబర్ 8వ తేదీన కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వం ఒక జీవో జారీ చేసింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని లేదా గవర్నర్ హాజరయ్యే కార్యక్రమాలు మినహా, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో 'వందేమాతరం' గీతంలోని మొదటి రెండు చరణాలు మాత్రమే పాడాలని అందులో పేర్కొంది. అయితే, జాతీయ గౌరవ పరిరక్షణ చట్టం-2026 సవరణ ప్రకారం జాతీయ గీతానికి కూడా చట్టబద్ధమైన రక్షణ ఉందని గవర్నర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు, జాతీయ గౌరవ పరిరక్షణ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని గవర్నర్ తన లేఖలో స్పష్టం చేశారు. జాతీయ చిహ్నాలపై నిర్ణయం తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి శాసన, కార్యనిర్వాహక అధికారాలు లేవని రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 162, 256, 257(1)ను ఆయన ఉటంకించారు.ఈ ఉత్తర్వులను ఇలాగే కొనసాగిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనవసర వివాదాలు తలెత్తడమే కాకుండా, రాజ్యాంగపరమైన చిక్కులకు దారితీస్తుందని గవర్నర్ హెచ్చరించారు. కావున, 'వందేమాతరం' పాడే విషయంలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు.

వేసవిలో చెరుకురసం..

ఆరోగ్య ప్రయోజనాలు

ఇంటర్నెట్ డెస్క్: వేసవి కాలం వచ్చిందంటే ఎండ, వేడితో పాటు దాహం ఎక్కువగా ఉంటుంది. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచేందుకు కొబ్బరి నీళ్లు మంచివని అంటారు. ఈ సీజన్‌లో వరకు చల్లని పానీయాలు.. అంటే కూల్ డ్రింక్స్, సోడాలు, పండ్ల రసాలు ఎక్కువగా తాగుతుంటారు. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే చెరుకు రసం కూడా వేసవి కాలంలో ఎక్కువగా అమ్ముడుపోయే పానీయం. దీనితో శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి.

. డీహైడ్రేషన్ నుంచి ఉపశమనం:ఎండల వల్ల మన శరీరంలోని నీరు, లవణాలు చెమట రూపంలో బయటకు పోతాయి. చెరకు రసంలో ఉండే మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లు శరీరానికి తిరిగి శక్తినిచ్చి, డీహైడ్రేషన్ కాకుండా కాపాడతాయి.



2. తక్షిణ శక్తి:

చెరకు రసంలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో త్వరగా కలిసిపోయి, ఎండ వల్ల వచ్చే అలసటను తక్షణమే పోగొడతాయి.

3. కాలేయ ఆరోగ్యానికి మంచిది:

ఆయుర్వేదం ప్రకారం, చెరకు రసం కాలేయాన్ని బలపరుస్తోంది. ముఖ్యంగా కామెర్లు వంటి సమస్యలు ఉన్నప్పుడు కాలేయం పనితీరు మెరుగుపరచడానికి ఇది ఎంతో మేలు చేస్తుంది.

. చర్మ సౌందర్యం:

ఇందులో ఉండే ఆల్ఫా హైడ్రాక్సి యాసిడ్స్ మొటిమలు తగ్గించి, చర్మాన్ని తాజాగా మెరిచేలా చేస్తుంది.

5. చెరుకు రసంలో కొంచెం అల్లం రసం, నిమ్మరసం, పుదీనా కలిపి తీసుకుంటే రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం

తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

రోడ్డు పక్కన బండ్ల మీద తాగేటప్పుడు ఈగలు లేకుండా, గ్లాసులు శుభ్రంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి.రసం తీయగానే తాగేయడం మంచిది. నిల్వ ఉంచితే అది త్వరగా ఆక్సీకరణం చెంది రంగు మారుతుంది.షుగర్ వ్యాధి ఉన్నవారు వైద్యుల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. ఎందుకంటే ఇందులో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది

రాత్రి పూట తినే సమయాన్ని కాస్త మారిస్తే చాలు..

ఎంతో మేలు జరుగుతుంది..

కేవలం తినే సమయాన్ని మారిస్తే చాలు..

శరీరం సర్కేడియన్ రిథమ్ అనే సహజ జీవ గడియారాన్ని అనుసరిస్తుంది. ఇది నిద్ర, మెటబాలిజం, గుండె పనితీరు, హార్మోన్ విడుదల వంటి ప్రక్రియలను నియంత్రిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల ఈ వ్యవస్థ దెబ్బతింటుంది. ఎందుకంటే ఆ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకుని మరమ్మత్తు పనులు చేయాలి. కానీ తినడం వల్ల జీర్ణక్రియ కొనసాగుతుంది. దీంతో రక్తపోటు పెరగడం, రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం జరుగుతుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారిని నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపమని, లైట్లు తగ్గించాలని, రాత్రి 13 నుంచి 16 గంటల వరకు ఉపవాసం ఉండేలా సూచించారు. కేలరీలు తగ్గించకుండా కేవలం తినే సమయాన్ని మార్చడం ద్వారా గుండె, మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా మధ్య వయస్సు, వృద్ధులలో ఇది ఎక్కువ ప్రయోజనం చూపించింది. శరీరంలోని సహజ నిద్ర-జాగరణ రిథమ్‌కు అనుగుణంగా ఉపవాస సమయాన్ని అమలు చేస్తే గుండె, మెటబాలిజం, నిద్ర మధ్య సమన్వయం మెరుగుపడి గుండె ఆరోగ్యం కూడా రక్షించబడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.



రక్తపోటు, హార్ట్ రేట్‌లలో మెరుగుదల..

ఈ పరిశోధనలో 36 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న 39 మంది పెద్దలను పాల్గొనేలా చేశారు. వీరికి డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా ఉంది. వీరిని రెండు గ్రూపులుగా విభజించి ఈ పరిశోధనలు చేశారు. ఒక గ్రూపు వారిని రాత్రి 13-16 గంటలు ఉపవాసం ఉండేలా, మరో గ్రూపు వారిని 11-13 గంటలు ఉపవాసం ఉండేలా చూశారు. రెండు గ్రూపుల వారూ నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపి, లైట్లు తగ్గించమని సూచించారు. ఈ పరిశోధనల ప్రకారం వారిలో రాత్రి సమయంలో రక్తపోటు 3.5% వరకు తగ్గింది. అలాగే రాత్రి సమయంలో హార్ట్ రేట్ 5% వరకు తగ్గింది. తద్వారా ఇది గుండెపై ఒత్తిడిని కూడా తగ్గించింది. వీటితో పాటు పరిశోధనల్లో పాల్గొన్న వారిలో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడింది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగింది. రాత్రి సమయంలో కార్టిసాల్ హార్మోన్ తగ్గి మెటబాలిజం సమతుల్యం అయ్యింది.

రాత్రిపూట తేలికైన ఆహారం తినాలి..

పరిశోధకుల ప్రకారం, నిద్రకు అనుగుణంగా ఉపవాస సమయాన్ని పెంచడం అనేది గుండె, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచే సులభమైన జీవనశైలి మార్పుగా ఉపయోగపడుతుంది. ఇక ఈ అధ్యయనంలో 39 మంది మాత్రమే పాల్గొన్నారు. ఇది 7.5 వారాల పాటు మాత్రమే కొనసాగింది. పాల్గొన్నవారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. అందువల్ల మరింత పెద్ద స్థాయి పరిశోధనలు అవసరం. అలాగే షిఫ్ట్‌లో పనిచేసేవారు లేదా తినే అలవాట్ల సమస్యలున్నవారికి ఈ పద్ధతి సరిపోకపోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇక 3 గంటల నియమాన్ని పాటించే విధానాన్ని కూడా నిపుణులు తెలియజేస్తున్నారు.

బాల్యం ఎందుకు ఆనందంగా వుండాలి?

పిల్లలు ఎందుకు ఆనందంగా ఉండాలి? ఎందుకు సంతోషంగా పెరగాలి? ఆనందం లేకుండా పెరిగిన పిల్లలు భవిష్యత్తులో ఎలాంటి వ్యక్తులుగా తయారవుతారు? అసలు బాల్యంలో ఆనందం అనేది ఎలా ఉంటుంది? పిల్లలపై ఎలాంటి హింస జరుగుతూ ఉంది? పిల్లల ఆనందం కోసం పెద్దలు ఏమి చేయాలి? ఈ విషయం గురించి వివరంగా తెలుసుకుందాం.

బాల్యం గురించి ఏమీ తెలియని ప్రపంచం

ప్రపంచ మానవాళి ప్రకృతి గురించి, జీవుల గురించి ఎంతో విజ్ఞానం సంపాదించింది. శాస్త్రజ్ఞులు ఎన్నో ప్రయోగాలు వీటిపై చేశారు. కొత్త ఆవిష్కరణలు రూపొందించారు. చివరకు మానవుడి అవయవాలు ప్రయోగశాలలో పెంచే వరకు వచ్చారు. కానీ మనిషి బాల్యం గురించి, వారి పెరుగుదల గురించిన జ్ఞానాన్ని మాత్రం సంపూర్ణంగా సంపాదించలేదు. శిశువు బాల్య దశలో ఎలాంటి వాతావరణంలో పెరిగితే ఎలాంటి వ్యక్తిగా తయారవుతాడు? గొప్ప కవులు, కళాకారులు, శాస్త్రవేత్తలు, స్వాములు, సన్యాసులు, ప్రజాసేవకులు, హంతకులు, దొంగలు, మంచివారు, చెడ్డవారు వీరంతా శిశు బాల్య దశల్లో ఎలాంటి వాతావరణంలో పెరిగారు? వారి తల్లిదండ్రులు ఎలాంటి వారు? కుటుంబ జీవనం ఎలాంటిది? కొందరు ప్రజల కోసం ఎందుకు ప్రాణాలు ఇస్తున్నారు? మరొకరు ఎందుకు ఇతరుల ప్రాణాలు తీస్తున్నారు? ఇలాంటి అన్ని విషయాలపై దీర్ఘకాలం సమగ్ర పరిశోధనలు ఏవీ జరగలేదు? జంతువులపై చేసిన ప్రయోగాలు మనుషులపై ప్రయోగిస్తున్నారు. బాల్యం అనేది వ్యక్తిగతం కాదు. అది కుటుంబ సమస్యో, ఒక దేశ సమస్యో కాదు. పేదరికానికి చెందిన సమస్య కూడా కాదు. అది ప్రపంచ మానవాళి సమస్య. మానవ సమాజం ఏ వైపు సాగాలో దిశా నిర్దేశం చేసే సమస్య. బాల్యం అనేది భవనానికి పునాది వంటిది. ఆ పునాది భద్రంగా ఉండాలి కదా! ఆ పునాది నిర్మాణం వైపా, విధ్వంసం వైపా ఆలోచించాలి.

బాల్యంపై జరుగుతున్న హింస

బాలలపై జరుగుతున్న హింస గురించి ఎంత చెప్పినా తక్కువే. పిల్లల భవిష్యత్తు పేరుతోనో, వారి మేలుకోసమో, ఆనందం కోసమో అన్నట్టు జరిగే హింస సంగతి ముందుగా తెలుసుకోవాలి. ఇది చదువుల పేరుతోనూ, సమాజపు అంగీకారంతోనూ, అజ్ఞానంతోనూ జరుగుతున్న హింస. బాల్యం గురించి ప్రపంచానికి ఏమీ తెలియదని నేను మొదట చెప్పిన సంగతి అన్నిటికంటే ఈ చదువులకు ఎక్కువగా వర్తిస్తుంది. ఒక విషయం గురించిన జ్ఞానం పిల్లలు ఎలా సంపాదించుకుంటారు? వారి ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా బలవంతంగా నేర్పడం సాధ్యమవుతుందా? భయంతో జ్ఞానాన్ని సంపాదించగలరా? పరీక్షల భయం, టీచర్ల భయం, తల్లిదండ్రుల భయం, గంటల తరబడి కూర్చుని వినడం, అనుభవంతో తెలుసుకోవలసిన విషయం కంఠస్థం చేయాల్సి రావడం, ఇతరులతో పోల్చడం, శిక్షలు, బహుమతులు ఇవన్నీ పిల్లలపై ఎలాంటి ప్రభావాన్ని కలిగిస్తాయి? బాలికలైనా, బాలురైనా పిల్లలపై జరిగే లైంగిక హింస సంగతి సమాజానికి తెలిసేది ఒక శాతమే. ఇళ్లల్లో, హాస్టళ్లలో, పనిచేసే ప్రదేశాల్లో, మత సంస్థల్లో చాలా రహస్యంగా ఇది జరిగిపోతూ ఉంటుంది. పైకి చెప్పుకోలేని హింస ఇది. ఆటల్ని అటకెక్కించి కథలనీ, కబుర్లనీ కంచికి పంపించి, నిరంతరం నీతులు చెబుతూ, తిట్లతో దబాయింపులతో బాల్యాన్ని నలిపేసి, నరకం చేస్తే, ఆ పిల్లలు కసి ద్వేషం పగలతో రగిలిపోతూ పెరిగితే వాళ్లు మనుషులుగా మిగులుతారా? మానవత్వంతో పెరుగుతారా? చుట్టూ ఉన్న నేర ప్రపంచం రారమ్మని ఆహ్వానిస్తుంటే ఏమి జరుగుతుందో మనకు తెలియదా?

బాల్యం ఒక బంగారు కాలం

మనుషులు వయస్సును బట్టి ఒక్కో దశ దాటుకుంటూ భవిష్యత్తులోకి అడుగుపెడతారు. వీరు బాల్య కౌమార దశలు దాటి యవ్వనంలో ప్రవేశిస్తారు. నూతన ఉత్సాహంతో ఉరకలు వేస్తూ చదువులు పూర్తి చేసి, ఉద్యోగంలో చేరుతారు. పెళ్లి చేసుకుంటారు. పిల్లలు పుడతారు. సొంత ఇంటి కల నెరవేరుతుంది. పిల్లల చదువులు, ఉద్యోగ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు మరేవో సమస్యలు చుట్టుముట్టుకొంటాయి. జీవితం ఏదో తేడాగా కనిపిస్తుంది. ఆలోచిస్తూ మధన పడతారు. అప్పుడు గుర్తుకు వస్తుంది ఆనందంగా లేని సంగతి. గతాన్ని గుర్తు చేసుకుంటూ కాలంతో వెనక్కి వెళ్లి చూస్తాం. బాల్యంలోకి తొంగి చూస్తాం. ఒకసారి గుండెలు ఆనందంతో పొంగిపోతాయి. అది బంగారు కాలం. స్వర్గం. బాధ్యతలు బరువులు లేని బాల్యం. కుల మతాల అడ్డుగోడలు లేని స్వేచ్ఛా ప్రపంచం. ఆస్తులు, అంతస్తులు తేడాలు వొంటబట్టని వయస్సు. కల్లాకపటం లేని హృదయాలు. కొట్టుకుంటారు, తిట్టుకుంటారు అంతలోనే కలిసిపోయి ఆడుకుంటారు.ఆటలు, మాటలే వారికి ఆనందాలు. వారికి విలువైన ఆట వస్తువులు అవసరం లేదు. మట్టి, ఇసుక, రాళ్లు, కర్ర పుల్లలు, గాజు పెంకులతో ఆడుకుంటారు. చిన్న చిన్న విషయాలకి పగలబడి నవ్వుకుంటారు. కదిలే కుక్క తోకను చూసి కడుపుబ్బ నవ్వుతారు. తెరలు తెరలుగా అలసిపోయే వరకు నవ్వుతూనే ఉంటారు. బ్రహ్మానంద భరితులవుతారు. వారి శరీరంలో ప్రతి అణువు పులకించిపోతుంది. ఆనందమనేది ఇలా ఉంటుందని, స్వర్గం అనేది బాల్యమేననీ అర్థం చేసుకుంటాంమనుషులు జీవితంలో విజయం సాధించినప్పుడు, ఉద్యోగం వచ్చినప్పుడు, కొత్తబట్టలకు కొనుక్కున్నప్పుడు, కోరికలు తీరినప్పుడు పొందేవి ఆనందాలు కాదు. అది తీయటి మిఠాయిలను తిన్నప్పుడు కలిగే సంతృప్తి లాంటిది. అది కొద్దిసేపు ఉండి మరుగున పడిపోతుంది. కానీ బాల్యంలోని ఆనందం అంతరంగానికి చెందినది. బాల్యంలో పొందిన ఆనందం మరి దేని వల్ల కూడా పొందలేనిది.

బరువు తగ్గడానికి భలే బ్రేక్ ఫాస్ట్!

బరువు తగ్గడానికి ఉదయం పూట పెరుగు, చియా గింజల మిశ్రమం

గంటల తరబడి ఆకలిని నియంత్రించే ఫైబర్, ప్రొబయోటిక్స్

ఢిల్లీ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శుభమ్ వత్స్య సూచన

పరాఠాల వంటి వాటికి బదులుగా ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్

ఉదయం పూట మనం తీసుకునే ఆహారమే రోజంతా మనల్ని ఎలా ఉంచుతుందో నిర్ణయిస్తుంది. ఉత్సాహంగా ఉండాలా లేక నీరసంగా ఉండాలా అనేది మనం తీసుకునే బ్రేక్‌ఫాస్ట్‌పై ఆధారపడి ఉంటుంది. అయితే, చాలామంది సమయం లేకపోవడంతో అల్పాహారం మానేయడం లేదా అనారోగ్యకరమైన ఫాస్ట్ ఫుడ్ తినడం చేస్తుంటారు. కానీ, కొన్ని సులభమైన మార్గాలతో ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ సిద్ధం చేసుకోవచ్చు.బరువు తగ్గాలనుకునే వారు, తరచూ ఆకలితో ఇబ్బందిపడేవారు ఉదయాన్నే మొదటి ఆహారంగా పెరుగులో చియా గింజలు లేదా సబ్జా గింజలు కలిపి తీసుకోవాలని ఢిల్లీకి చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శుభమ్ వత్స్య సూచిస్తున్నారు.



ఈ చిన్న మార్పుతో రోజంతా చాలా ఉత్సాహంగా ఉంటారని ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తెలిపారు. "ఇది చాలా సులభం, రుచికరమైనది, కొవ్వు తగ్గించడానికి అద్భుతంగా పనిచేస్తుంది" అని ఆయన వివరించారు.

ఎలా పనిచేస్తుంది?

పెరుగులో ఉండే ప్రొబయోటిక్స్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తాయి. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. మరోవైపు, చియా లేదా సబ్జా గింజల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. దీంతో పదేపదే ఆకలి వేయదు.

ఆవకాయ అంతకాలం ఎలా నిల్వ ఉంటుంది?

ఐఐటీ ప్రొఫెసర్ మాటల్లో..

ఉప్పు ముక్కల్లోని తేమను తగ్గిస్తుందని ప్రొఫెసర్ వివరణ

బ్యాక్టీరియా పెరగకుండా ఉప్పు అడ్డుకుంటుందని వెల్లడి

తడి తగిలితే పచ్చడికి బూజు వచ్చే అవకాశం

ఆవపొడి, కారం రక్షణగా నిలుస్తాయని సైన్స్ చెబుతోంది

నూనె గాలి తగలకుండా చూస్తుందని వివరణ

వేసవి రాగానే తెలుగు ఇళ్లలో ఆవకాయ ఘుమఘుమలు మొదలవుతాయి. ఏడాది పొడవునా పాడవకుండా ఉండే ఈ పచ్చడి వెనుక కేవలం బామ్మల చేతి మహిమే కాదు.. అద్భుతమైన సైన్స్ దాగి ఉందని ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ వివరించారు. ఆవకాయ అంతకాలం నిల్వ ఉండటం వెనుక ఉన్న శాస్త్రీయ రహస్యాలు ఆయన మాటల్లోనే..

ఉప్పుతోనే అసలు యుద్ధం



పచ్చి మామిడి ముక్కల్లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది బ్యాక్టీరియా పెరగడానికి అనుకూలం. ముక్కలకు ఉప్పు చేర్చినప్పుడు 'ఆస్మాటిక్ డీహైడ్రేషన్' ప్రక్రియ జరుగుతుంది. ముక్కల్లోని తేమను ఉప్పు బయటకు లాగేస్తుంది. అయితే ముక్క గట్టి పడకుండా అందులోని నీటి యాక్టివిటీని మాత్రమే ఉప్పు తగ్గిస్తుంది. సూక్ష్మజీవులు పెరగకుండా ఉప్పు ఇక్కడ ప్రధాన సైనికుడిలా పనిచేస్తుందని ప్రొఫెసర్ చెప్పారు.

ఆవపొడి, నూనె రక్షణ

పచ్చడి తయారీలో తడి తగలకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. కొద్దిగా నీరు చేరినా బూజు వచ్చే ప్రమాదం ఉంది.

జడల్ జర్నీలో లవ్ పార్ట్‌నర్‌గా కనిపిస్తా!



నేచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్(ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ కయాదు లోహార్) విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. 'డ్రాగన్' సినిమా చూసిన తర్వాత నేను ఈ క్యారెక్టర్ చేయగలనని శ్రీకాంత్ బిలీవ్ చేశారు. కథ చెప్పారు. తర్వాత లుక్ టెస్ట్ చేసి ఓకే చేశారు.ఇది నా కెరీర్‌లో చాలా పెద్ద ప్రాజెక్ట్. 'ప్యారడైజ్'లో సుబ్బలక్ష్మి పాత్రలో కనిపిస్తాను. తనని అందరూ సుబ్బు అని పిలుస్తుంటారు. ఇందులో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. జడల్ జర్నీలో లవ్ పార్టనర్‌గా కనిపిస్తాను. అలాగే నాకంటూ ఒక జర్నీ ఉంటుంది. అది చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. నాది చాలా పెర్ఫార్మెన్స్ స్కోప్ ఉన్న పాత్ర. కథలో చాలా కీలకమైన పాత్ర. నాని వెరీస్వీట్, హంబుల్ పర్సన్. ఆయన జర్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయనతో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్నిచ్చింది. శ్రీకాంత్ చాలా డిఫరెంట్ డైరెక్టర్.ఆయనలాంటి డైరెక్టర్లు చాలా అరుదుగా ఉంటారు. ఆయనకు గొప్ప విజన్ ఉంది. తనకి ఏం కావాలో చాలా క్లారిటీ ఉంటుంది. నాకు చాలా ఛాలెంజెస్ ఇచ్చారు. మేము పడిన కష్టానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతున్నాను. ఇందులో నాని క్యారెక్టర్ నా ఫేవరెట్. అలాగే మోహన్‌బాబు, రాఘవ్ క్యారెక్టర్స్ కూడా థియేటర్‌లో బ్లాస్ట్ అవుతాయి. నాకు యాక్షన్ సినిమాలు, స్పోర్ట్స్ సినిమాలు చేయాలని ఉంది. బయోపిక్ కూడా అవకాశం వస్తే చేయాలని ఉంది. ఇప్పుడు సూర్యతో ఒక సినిమా, మారి సెల్వరాజ్‌తో ఒక సినిమా చేస్తున్నాను' అని తెలిపింది.

జాతీయ అవార్డు అందుకున్న 'కమిటీ కుర్రోళ్లు' టీమ్



'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి మరో అరుదైన గౌరవం దక్కింది. 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఈ సినిమా టీమ్ అవార్డును అందుకుంది. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో జరిగిన ఈ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజేతలకు పురస్కారాలు అందజేశారు.'కమిటీ కుర్రోళ్లు' నిర్మాత నిహారిక కొణిదెల, దర్శకుడు యదు వంశీ, మేకప్ ఆర్టిస్ట్ రవి కుమార్ పసుపులేటి రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా పింక్ ఎలిఫెంట్ టీమ్ ఆనందం వ్యక్తం చేసింది. అవార్డు అందుకున్న క్షణాలను సోషల్ మీడియాలో పంచుకుంటూ.. ఇది తమ టీమ్‌కు గర్వకారణమైన, భావోద్వేగంతో కూడిన రోజని పేర్కొంది.ఇక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల వేడుకలో పలువురు ప్రముఖులు అవార్డులు అందుకున్నారు. ఉత్తమ నటులుగా మమ్ముట్టి ('భ్రమయుగం'), కార్తిక్ ఆర్యన్ ('చందూ ఛాంపియన్') పురస్కారాలు అందుకున్నారు. ఉత్తమ నటిగా యామీ గౌతమ్ ('ఆర్టికల్ 370') అవార్డు దక్కించుకున్నారు.

'ఆదర్శ కుటుంబం' విడుదల వాయిదా..



వెంకటేశ్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం – హౌస్ నెం.47'. ఈ సినిమా విడుదల తేదీ మారింది. తొలుత అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం భావించింది. తాజాగా విడుదలను వారం రోజులు వాయిదా వేసింది. అక్టోబరు 9న సినిమాను థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ ప్రకటించింది.కుటుంబ అనుబంధాలకు యాక్షన్ అంశాలను జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి.

ఏందయ్య సామీ ఫుల్ జోష్



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న(జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ) 'రణబాలి ఈ సినిమాకు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి సందర్భంగా 'రణబాలి' సినిమా వరల్ వైడ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మంగళవారం ఈ చిత్రం నుంచి 'ఏందయ్య సామీ' ఫుల్ లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ.. ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు'రణబాలి'లో విజయ్, రశ్మిక పెళ్లి వేడుక సందర్భంగా 'ఏందయ్య సామీ..' పాట చిత్రీకరించారు. పాటను అజయ్ అతుల్ మెలొడియస్‌గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అద్భుతమైన లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్, అజయ్ గోగవలే మధురంగా పాడారు. '

ఏడాదిగా సోషల్ మీడియాకు దూరంగా ఐశ్వర్య లక్ష్మి



దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య లక్ష్మి గత ఏడాది కాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నారు. సాధారణంగా సినీ తారలు తమ సినిమాల ప్రచారం, వ్యక్తిగత విషయాలు, అభిమానులతో అనుసంధానం కోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగిస్తుంటారు. అయితే ఐశ్వర్య లక్ష్మి మాత్రం అందుకు భిన్నంగా సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. తాజాగా తన నిర్ణయం వెనుక ఉన్న కారణాలను ఆమె వెల్లడించారు.సోషల్ మీడియాను పూర్తిగా వదిలేస్తానని తాను ఎప్పుడూ ఊహించలేదని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. మొదట కొంతకాలం మాత్రమే సామాజిక మాధ్యమాలకు విరామం తీసుకుని, ఆ తర్వాత మళ్లీ తిరిగి రావాలని భావించానని చెప్పారు.అయితే కాలం గడిచే కొద్దీ సోషల్ మీడియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనించిన తర్వాత తిరిగి రావాలనే ఆలోచనను విరమించుకున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఏఐ ఆధారిత కంటెంట్ విపరీతంగా పెరగడం, దాన్ని ఉపయోగించి కొందరు చేస్తున్న అసభ్యకరమైన ఎడిటింగ్ తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో ఇలాంటి కంటెంట్ పెరుగుతుండటం తనకు నచ్చలేదని, చివరకు మానసిక ప్రశాంతత కోసం పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ఉన్న సమయంలో కామెంట్లు, పర్సనల్ మెసేజెస్ తాను చదివేదాన్నని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. అయితే వాటిని పదేపదే చదవడం వల్ల తనపై ప్రతికూల ప్రభావం పడేదని చెప్పారు. కొన్నిసార్లు ప్రపంచమంతా తనకు వ్యతిరేకంగా ఉందనే భావన కలిగేదని వెల్లడించారు.ముఖ్యంగా ప్రతికూల వ్యాఖ్యలు మనకు తెలియకుండానే మన ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.

మహావీర్ కర్ణగా రాఘవ లారెన్స్..

ప్రముఖ నటుడు రాఘవ లారెన్స్, దర్శకుడు రమేశ్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'మహావీర్ కర్ణ' నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో కర్ణుడి పాత్రలో రాఘవ లారెన్స్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ మూవీస్ తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఈ పోస్టర్‌ను విడుదల చేయడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి.పెన్ మూవీస్ అధినేత జయంతిలాల్ గడ, ఆర్వి స్టూడియోస్ మరియు శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాఘవ లారెన్స్ తన కెరీర్‌లో మొదటిసారిగా ఒక పౌరాణిక పాత్రను పోషిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ సినిమాను ప్రేక్షకులకు ఒక గొప్ప విజువల్ ఫీస్ట్‌గా అందించాలనే లక్ష్యంతో మేకర్స్ పని చేస్తున్నారని సమాచారం. ఇందుకోసం భారీ సెట్లు, ఆనాటి కాలాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్లు, కళ్లు చెదిరే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అత్యాధునిక వివిఎఫ్ఎక్స్ హంగులతో కర్ణుడి ప్రపంచాన్ని అపూర్వమైన రీతిలో తెరపై ఆవిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. గంభీరమైన రాజ్యాలు, పురాతన యుద్ధ క్షేత్రాలు, ఉత్కంఠభరితమైన పోరాట సన్నివేశాలతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని



అందించాలని దర్శకుడు రమేశ్ వర్మ భావిస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.